

వికారాబాద్: మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే ఆనంద్. కలెక్టర్ నారాయణరెడ్డి



కొడంగల్ : మొక్కలు నాటిన ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఇతర అధికారులు, సిబ్బంది



వికారాబాద్: ఎస్పీ కార్యాలయంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

# స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం

- వికారాబాద్, కొడంగల్ నియోజకవర్గాల్లో ఘనంగా హరితోత్సవం
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ
- పచ్చదనం కోసం పాటుపడాలని పిలుపు



వికారాబాద్: కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటుతున్న అధికారులు

వికారాబాద్, జూన్ 19 : వికారాబాద్ సమీపంలోని అనంతగిరి అడవిలో ఔషధాలు కలిగిన మొక్కలు ఉన్నాయని, వాటి ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ తెలిపారు. సోమవారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో అనంతగిరి గుట్ట జైదుపల్లి వెళ్లే దారిలో హరితోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ అభివృద్ధి పనులకు విడుదల చేసే నిధులలో 10శాతం గ్రీన్ బడ్జెట్‌కు కేటాయించడం అభినందనీయమన్నారు. కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో పచ్చదనం అధికంగా పెరిగిందన్నారు. గతంలో 24 శాతం ఉన్న పచ్చదనం ప్రస్తుతం 33శాతానికి పెరిగిందన్నారు. మొక్కలకు నీరందాలంటే వర్షాలు పడే సమయంలో కందకాలు, సోఫిట్స్, నీటి గుంతలు, నీరు నిలిచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. దీని ద్వారా సమీపంలో ఉన్న మొక్కలకు నీరు చేరి సమృద్ధిగా పెరిగి పచ్చదనం పరుచుకుంటుందన్నారు. భూ గర్భజలాలు పెరిగి వాతావరణం చల్లబడుతుందన్నారు. మొక్కల పెంపకంపై నిర్లక్ష్యం వహించకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అటవీ శాఖ నర్సరీల్లో పని చేసే సిబ్బందికి ముఖ్య అతిథులు సన్మానాలు చేశారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో జ్ఞానేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారమేశ్‌కుమార్, ఆర్డీవో విజయకుమారి, రైతు బంధు సమితి జిల్లా కో ఆర్డినేటర్ రాంరెడ్డి, బీఆర్ఎస్ ధారూరు మండల అధ్యక్షుడు రాజూనాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్‌కుమార్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరుణ, పాఠశాలల విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు. కాగా, వికారాబాద్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొని హరితోత్సవ కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. మున్సిపల్ పరిధిలోని కొత్తగడి ప్రభుత్వ పాఠశాలలో మున్సిపల్ శాఖ తరపున చైర్‌పర్సన్ మంజుల, కమిషనర్ శరత్‌చంద్ర పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కోటిరెడ్డి ఎస్పీ కార్యాలయ ఆవరణలో పోలీస్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు.



వికారాబాద్: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో..

## కొడంగల్ నియోజకవర్గంలో..

కొడంగల్, జూన్ 19: హరితహారం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించి తెలంగాణకు పచ్చటి మణిహారాన్ని అందించిందని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలో హరితోత్సవ కార్యక్రమాన్ని, కుల వృత్తులకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చే గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను పెంచే విధంగా ప్రతి ఒక్కరం బాధ్యత తీసుకొందామని పిలుపునిచ్చారు. మొక్కల పెంపకానికి ప్రతి గ్రామంలో ప్రత్యేకంగా నర్సరీలను ఏర్పాటు చేసి వివిధ మొక్కలను పెంచి హరితహారానికి సిద్ధం చేసినట్లు తెలిపారు.



మోమిన్‌పేట: ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో...

సీఎం కేసీఆర్ హయాంలోనే కుల వృత్తులకు పూర్వ వైభవం సంతరిస్తున్నదని, కుల వృత్తుల వారికి ముఖ్యమంత్రి అండగా నిలుస్తూ వారికి ఎన్నో అద్భుత సంక్షేమ పథకాలను, ఆర్థిక ప్రోత్సాహాన్ని, యూనిట్లను అందిస్తున్నట్లు తెలిపారు. మలి విడుతగా ప్రస్తుతం రెండోవిడుత గొర్రెల పంపిణీని ప్రభుత్వం ప్రారంభించగా అందులో భాగంగా కొడంగల్ నియోజకవర్గం బొంరాస్‌పేట మండలంలోని ఎన్కెపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరులకు 12 యూనిట్‌లు మంజూరు కాగా, వాటిని లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని రుద్రారం గ్రామంలో ప్రజల కోరిక మేరకు తాండూరు నుంచి రుద్రారం గ్రామం వరకు ఆర్టీసీ బస్సు ను ప్రారం భించారు. రుద్రారం గ్రామానికి డివిజన్ కేంద్ర తాండూరు దగ్గరగా ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం అందుబాటులో లేక ఈ ప్రాంత ప్రజలు కొడంగల్ పట్టణానికి వచ్చి తాండూరు వెళ్లాల్సి వచ్చేదన్నారు. దీంతో సమయంతోపాటు ఆర్థికంగా కూడా ప్రజ లు ఇబ్బందులు పడేవారని, ప్రత్యేకంగా రుద్రారం నుంచి జుంటుపల్లి మీదుగా తాండూరు బస్సులను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, జిల్లా పశువైద్యాధికారి డీవీఏహెచ్‌వో డా.అనిల్‌కుమార్, ఏడీ డా.ప్రహ్లాద్, డా.రియాజ్, డా. అనంద్, డా పరమేశ్, ఏవీవో వెంకటయ్య, ఎన్కెపల్లి గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు సందప్ప, హస్నాబాద్ సర్పంచ్ ఫకీరప్ప, మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌రావు యాదవ్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డితో పాటు మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



వికారాబాద్ : కొత్తగడి పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, కమిషనర్ శరత్‌చంద్ర



ధారూరు : కెరెళ్లి గ్రామంలో ...



ధారూరు: దోర్నాల్‌లో మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న ఎంపీపీ విజయలక్ష్మి



కోట్‌పల్లి: బార్వాద్ గ్రామంలో...



బొంరాస్‌పేట : పోలీస్ స్టేషన్ ఆవరణలో ...



ధారూరు: నాగుసాన్‌పల్లి గ్రామంలో ..



నవాబుపేట: మైతాబ్‌ఖాన్‌గూడ గ్రామంలో...



మర్పల్లి: సిరిపురం బృహత్ పల్లె ప్రకృతి వనంలో..